కాంగ్రెస్ నీటిపంపు కనిపెట్టిన కార్మికుడు కరంసింగ్ పంపును వ్యాయోగించి చూస్తున్న దృశ్యం

# కృష్ణవేణి

(5వ పేజీ తరువాయి)

క్షమోకటి వ్యక్తపరిచక తప్పదు. కృష్ణవేణి ఉత్తరం వ్రాస్తున్నది. వ్రాస్తున్నది భర్తకు. భర్తకు తనపై అగ్రహం తో అవమానం కలిగినందువల్ల అందుండి విముక్తికోసం వ్రాస్తున్నది.

వ్రాస్తూ-

అందులో తనకు అపారమైన అనురాగంగల మాధవ్ జీవితాన్ని, తనకో నడుపుకున్న శాంత సంసారాన్ని నిర్వహించడం అన్యాయమే. తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవడానికి మాధవ్‌తో తనకు గల యథార్థ అనుబంధంతోపాటు మాధవ్ అవసరం లేదనడం తోపాటు మాధవ్ అవసరం లేదనడం తోపాటు పరిపోయేది శాంత మాత్రమే పూర్తిగా అనవసరం. అయినా శాంత కథలూ కలిస్తేనేకాని ఇది పూర్తి కాలేదు. మూడు రకాలుగా ప్రేమ మూడు జీవితాల చిత్రణ ఒక దివిని 'కృష్ణవేణి' అంటేఅప్పుడు అంతర్ధ్వనిస్తూ ఉండేది.

అయితే శాంతకథ అనవసరమే.

నిర్ణయంలో ప్రదర్శించిన కాళిదాసు [illegible] ఉత్తరం [illegible] కోడు. [illegible] పరిచయించ [illegible] తర్కపరిచ్ఛేదం లేఖలో [illegible] తర్కపరిచ్ఛేదం మనసులో ఈ [illegible] గగ్గరగ్గరలాడించి ఉంటే ఈ [illegible] పాపానికూడా పాపకాలం ఉండేది కాదు. కృష్ణవేణి ముగ్ధ. ఆ ముగ్ధయం దక్షుడైన మాధవ్ మరి అసమరుడైన పురుషుడు. "ఇంతే. పిరికి [illegible]....." అని మాధవ తాత్పర్యం [illegible] మాటలు అనుభవంతో అన్నవి [illegible] కనకనే మాధవ సుదీర్ఘ [illegible] రెండోదిముగిస్తూ "ముచ్చటైన [illegible] ఉత్తరం రాసాను. నన్ను [illegible] అలోచిస్తూండు" అంటాడు. [illegible] ముచ్చటైన విషయాన్ని ప్రస్తావించే పోట "ముచ్చటైన మూడో ఉత్తరం" అనడంతో బరువంతా జారిపోయింది. కాన్ని కాని కష్టాలు కాలంతోపాటు అందాన్ని, [illegible] కోల్పోతాయి. అందులో 'ముచ్చట' జారిపోలేదు అని 'ముచ్చటైన మూడో' అనేది [illegible] గోడలమీదకెక్కి నీరు కారి పోయింది. భాష పటిష్టంగానే ఉండా [illegible] ఎవరూ అనరు. ఇది [illegible] [illegible] ప్రయోగం రచనకు మొరుగే [illegible] తలాంటిదే విషయ [illegible] విషయంకూడా—

"ఇక ముచ్చటైన మూడో ఫోటో గాథ చిత్రండి"

అన్నచోట ఔచిత్యం దెబ్బతినలేదు. కానీ 'ముచ్చటమూడు' మీద' ఉన్న మమకారం కనిపిస్తుంది. ఈ ఫోటో గాథ ఇతివృత్తాన్ని మరీ చులకన చేసేసింది.

కృష్ణవేణి తన భర్తకు ఉత్తరం వ్రాస్తున్నాననే విషయాన్ని మరిచి పోయింది. లేకపోతే ఇరత వెకిలి విషయాన్ని అంత ప్రేంచేదికాదు. మూడు రాత్రులూ, మూడు పగళ్ళూ [illegible] వహించింది. ఈ త్రిరాత్ర [illegible]లో ఇటువంటి తెలివితక్కువ [illegible] నాలు కొన్ని జరుగకపోలేదు. [illegible]యినా 'కృష్ణవేణి' ముగ్ధకనక పరి [illegible]కోవచ్చు- కుర్చవేష్టలా!

[illegible]రొక్క అంశం—

ఇది 'కృష్ణవేణి' శిర్షికతోనే ఉండా [illegible]ంటే అమె వ్రాసిన లేఖ ముగించాక [illegible]ఉప్ వ్రాసినలేఖ అవసరంకాదు. [illegible]కాని ఇది 'త్రివేణి' కనక శాంత జీవి [illegible]లాపే అరుణ జీవితంకూడా సుఖ [illegible]యిత్వకావాలని కృష్ణవేణి వాంఛ. [illegible] మాధవ్ వంటి అమాయకుణ్ణి- [illegible]కి చేరే పరికి చిరునవ్వుతో, [illegible]తిమావుతో నన్నాదరించే అడది [illegible]లని మనసు కోరుతుంది."

[illegible]నుకోవడమే గాని దానికోసం [illegible]వలని అమాయకుణ్ణి అలా [illegible]డం "కృష్ణవేణి" క పవ్యం [illegible]యం. పైగా ముగింపుకు [illegible]త ముడి ఉన్నది గదా! [illegible]లో మధ్యపాయ అరుణ, అపాయ లేకపోతే శాంతి-కృష్ణవేణి అనే రెండు పాయలు కలిసే తాడవ తుందా? అని జడకాదు—అతడుని అపాయ అంత అవసరం.....

## ఉపేక్షితులు

భారతీయ సాహిత్యంలో ఉపేక్షితులను గురించి రవీంద్రుడు ప్రస్తావిస్తూ రామాయణానికే తగిలించాడు మొదటి గొళ్ళెం. నిజమే నే మో.... అందులో ఊర్మిళలానే కాళిదాసు అనసూయా, ప్రియంవదలను విడిచేశాడు నిర్విచారంగా అధికవి నిర్లిప్తంగా విడిచిన ఊర్మిళ వైపు కన్నెత్తి చూడగల సత్తా అనంతర కాలినులకు రాలేదు. కాని అనసూయా, ప్రియంవదలను కవికుల గురుడను గ్రహించిన భిక్షగా అందరూ వాడుకుంటూనే ఉన్నారు, "యుగనంధి" లో అయేషా నుమన్‌లు ఈ శ్రేణివారు. అలానే "కృష్ణవేణి" లో రేణు. ఈ రేణు ఒక రకమైన 'ప్రియంవద' ఈ దృశ్య పాత్రలకు వర్తమానమే కాని భూత భవిష్యత్తు లుండకూడదని కాళిదాసు మహాకవికవించి ఉంటాడు, ఆశావం రచయితలకు వరంమైది-ప్రియం [illegible] యత్నించక కృష్ణవేణి విషయంలో ఓరిమినంతనూ ప్రదర్శించడం దోషం కాదా. కాల ప్రభావం వల్లనో సితిగతుల పరిణామానికి భయపడడం వల్లనో అరుణ మారింది. అందులో కూడా ఆ రక్తం తరతరాలుగా వస్తే రక్తం....ఆమెను ధర్మ పత్ని స్థానానికి తెచ్చిందే కాని మాధవ్ తెలివికాదు. కాకపోయినా అదృష్టంవరించింది మాధవ్‌ని. ఎవ్వ డైతే అరుణ వచ్చిందో మాధవ్ జారి పోయాడు. కృష్ణవేణి మాత్రం ఇంకా ఆ అమాయకత్వంలోనే ఉండి పోయింది-వెర్రిపిల్ల! అని జాలిపడ నవసరం లేదు. ప్రేమ విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఆ అంతర్యం ఈ దేశపు రక్తంలో ఉన్నదేమో! "యత్ర నార్యస్తు పూజ్యంతే...." అన గలిగిన జాతి భారత జాతి. అర్ధనారీశ్వరుని ఆరాధించే జాతి ఇది.

## ప్రణయోపాసన

సుఖమయ జీవితానికి కొన్ని సూత్రాలు....."....ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా పవిత్రంగా, గాఢంగా ప్రేమించ బడాలంటాను. లేకపోతే జన్మకి సార్థకత లేదేమో! "అన్నప్పుడు" వల పెరుంగక బ్రతికి కులికి మురిసే కంటే, వలచి విఫలమైంది చిలపింప మేలురా అనే బసవరాజు సూక్తం స్ఫురించకపోదు. కాని.....

"మనం ఒకర్ని ఇష్టపడటం లెక్క కాదు. మన మంటే ఒక్కరైనా తన కన్న మిన్నగా ఎంచుకొనే వాళ్ళుం డాలి"

ఎంత బాగుంది. ఇతివృత్తమంతా ఈ సూత్రంతోనే నడిచింది. మాధవ్ కోరినదీ, కృష్ణవేణి వాంఛించినదీ, అరుణ ఆశించినదీ, శ్యామసుందర్ ఉత్సుక బడినదీ ఇదే, తమ కంటే మిన్నగా తనను చూచుకొనే వాళ్ళ కోసమే మనిషి తపిస్తున్నాడు" ఇది దుర్బలత్వమే కావచ్చు-కాని దౌర్బల్యాల సమూహంకదా మన నవ రూపం. ఈ దౌర్బల్యాలలో ఇంకొక మనిషికి ప్రాణంగా చరించాలను కోవడం గొప్పది కాదా. గొప్పదైన దౌర్బల్యాన్ని పట్టువదలకుండా ప్రదర్శించడం వల్లనే "కృష్ణవేణి" ఎందరో పాఠకులకు సన్నిహితురాలయింది.

సాహిత్య శాస్త్రనికషం మీద ఈ కృష్ణవేణి జాంబూనదాన్ని గీసి దీని వెనుకలోని హెచ్చుతగ్గులు చెప్పడం నాకిష్టంలేదు ఆ గీటురాయిమీద పెడితే బంగారమనేదే కనిపించదు పనితనాన్ని చూసి మెచ్చుకోవడమే మన పని. హృదయం మీద ఉంది అనుభవించగలిగి, ఆ అనుభూతి ఒక్కతృప్తికరమైన ఉచ్ఛ్వాసనిస్తే చాలు-నేడు వెలువడే పుస్తకాల కదే ప్రమాణం.

మంచం చూపించలేదు సూత్రధారిని పందిరి మంచం భార్యా-భర్త సంబంధానికి ఒక సంకేతం. మూసిన తలుపులు రహస్యానికి సంకేతం చేతులు వెనక్కు పెట్టుకోవడం కర్తవ్యతా విమూఢతను సూచిస్తాయి. ఇంతటి వ్యాఖ్యానముంది ఈ ప్రారంభానికి, అందుకని ప్రారంభంమార్చాలన్నాను.

ఇంత హుందాగా ప్రారంభించి ఇతివృత్తాన్ని అంత గంభీరంగానూ నడిపడం అభినందనీయం.

## త్రివేణి

ఇందులో స్త్రీలకున్న ప్రాముఖ్యం పురుషులకు లేదు. ఇది సంసారికి తివృత్తం కనక స్త్రీలకు గంభీరంగా ఉదాత్తంగా ప్రదర్శించడం ఉచితమే. పురుషులందరూ అమాయకులూ, అసమర్థులూనూ. పరమ గంభీర మూర్తియైన శ్యామ సుందర్‌ని ప్రదర్శించకుండా అతని మహోన్నత మూర్తిని మనోనేత్రానికి అందీయడం అద్భుతంగా ఉంది. శ్యామ సుందరుడెంత గంభీరుడో శాంత అంత గంభీరురాలు. మిగిలిన వారందరూ బోళా మనుషులే. అందరిలోకి అమాయకులు మాధవ్, కృష్ణవేణినూ.

మాధవ్ నిజంగా తెలివి తక్కువ వాడు

కృష్ణవేణి అసాంతమూ ముగ్ధ.

కొంత దూరం సాగాక అయినా రేణులో ముగ్ధత్వ ఛాయలు జారుతాయి. కాని కృష్ణవేణి చివరవరకూ ఒకేలా ఉంటుంది. వయస్సు పెరుగుతున్నా అమె మనస్సు పెరుగలేదు.

శాంత పెరిగింది.

అరుణ మారింది.

కాని కృష్ణవేణి.....

ముగ్ధ మోహనంగానే ఉండి పోయింది.

వత్సరజన్తమో గుణాలు శాంత, కృష్ణవేణి, అరుణ. చివరకు అన్నీ సత్య గుణాన్ని పొందుతాయి.

మాధవ్ మీద సానుభూతి, అరుణ మీద కోపమూ కలగవచ్చు కొందరికి.

కాని—

అరుణ మీదనే సానుభూతి....

మాధవ్ మీద కోపమూ కలగాలి. అనిపిస్తుంది, లోతులు చూస్తే.

ఆగర్భ శ్రీమంతుల ఇంటి ఆడబిడ్డ అరుణ.

ఆమెలో కొంత అహంకారం ఉండడం అసహజ మేమీకాదు. ఈ అహంకారాన్ని నెమ్మది నెమ్మదిగా తగ్గించడానికి బదులు రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు మాధవ్. తన భార్య ఎలా ఉండాలో ఊహించుకున్న మాధవ్ తన భార్యకు అలా మార్చుకోవడానికి ఈ ప్రయత్నమూ యత్నించక కృష్ణవేణి విషయంలో ఓరిమినంతనూ ప్రదర్శించడం దోషం కాదా. కాల ప్రభావం వల్లనో సితిగతుల పరిణామానికి భయపడడం వల్లనో అరుణ మారింది. అందులో కూడా ఆ రక్తం తరతరాలుగా వస్తే రక్తం....ఆమెను ధర్మ పత్ని స్థానానికి తెచ్చిందే కాని మాధవ్ తెలివికాదు. కాకపోయినా అదృష్టంవరించింది మాధవ్‌ని. ఎవ్వ డైతే అరుణ వచ్చిందో మాధవ్ జారి పోయాడు. కృష్ణవేణి మాత్రం ఇంకా ఆ అమాయకత్వంలోనే ఉండి పోయింది-వెర్రిపిల్ల! అని జాలిపడ నవసరం లేదు. ప్రేమ విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఆ అంతర్యం ఈ దేశపు రక్తంలో ఉన్నదేమో! "యత్ర నార్యస్తు పూజ్యంతే...." అన గలిగిన జాతి భారత జాతి. అర్ధనారీశ్వరుని ఆరాధించే జాతి ఇది.

## ప్రణయోపాసన

సుఖమయ జీవితానికి కొన్ని సూత్రాలు....."....ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా పవిత్రంగా, గాఢంగా ప్రేమించ బడాలంటాను. లేకపోతే జన్మకి సార్థకత లేదేమో! "అన్నప్పుడు" వల పెరుంగక బ్రతికి కులికి మురిసే కంటే, వలచి విఫలమైంది చిలపింప మేలురా అనే బసవరాజు సూక్తం స్ఫురించకపోదు. కాని.....

"మనం ఒకర్ని ఇష్టపడటం లెక్క కాదు. మన మంటే ఒక్కరైనా తన కన్న మిన్నగా ఎంచుకొనే వాళ్ళుం డాలి"

ఎంత బాగుంది. ఇతివృత్తమంతా ఈ సూత్రంతోనే నడిచింది. మాధవ్ కోరినదీ, కృష్ణవేణి వాంఛించినదీ, అరుణ ఆశించినదీ, శ్యామసుందర్ ఉత్సుక బడినదీ ఇదే, తమ కంటే మిన్నగా తనను చూచుకొనే వాళ్ళ కోసమే మనిషి తపిస్తున్నాడు" ఇది దుర్బలత్వమే కావచ్చు-కాని దౌర్బల్యాల సమూహంకదా మన నవ రూపం. ఈ దౌర్బల్యాలలో ఇంకొక మనిషికి ప్రాణంగా చరించాలను కోవడం గొప్పది కాదా. గొప్పదైన దౌర్బల్యాన్ని పట్టువదలకుండా ప్రదర్శించడం వల్లనే "కృష్ణవేణి" ఎందరో పాఠకులకు సన్నిహితురాలయింది.

సాహిత్య శాస్త్రనికషం మీద ఈ కృష్ణవేణి జాంబూనదాన్ని గీసి దీని వెనుకలోని హెచ్చుతగ్గులు చెప్పడం నాకిష్టంలేదు ఆ గీటురాయిమీద పెడితే బంగారమనేదే కనిపించదు పనితనాన్ని చూసి మెచ్చుకోవడమే మన పని. హృదయం మీద ఉంది అనుభవించగలిగి, ఆ అనుభూతి ఒక్కతృప్తికరమైన ఉచ్ఛ్వాసనిస్తే చాలు-నేడు వెలువడే పుస్తకాల కదే ప్రమాణం.



[illegible] కర్మాగారంలో [illegible] పరికరాలు తయారు అవుతున్న తీరు

కథానికి

# "ఆమరణ నిరశన వ్రతము"

శ్రీరాంపూరు మునిసిపాలిటికి బాబు గోవర్ధన్‌దాసు చైర్మన్. ఆయనకు ఆ పట్టణములో పలుకుబడి అపారం. నిస్వార్థ సేవకూ సాంఘిక సంబంధాలకూ ఆయనకు అయిన పాట. "తనకు మాలిన దర్మం మొదలు వెడ్డ బేరమూ" అనే ఆర్యోక్తికి అక్షరాలా పాటించే పరమ ఆదర్శవాది. అందువలననే తన అమాంబాపతు బంధువర్గాన్ని అంతా వరుక్రమంలో మునిసిపాలిటిలో ఉద్యోగులుగా నియమించుకున్నాడు. ఎవరన్నా "ఇదేమి న్యాయమయ్యా మీబంధువులకంతా ఉద్యోగాలు ఇప్పించావు" అని గనుక అడిగితే "అంతా అలోచించే చేశాలెండి. మా వాళ్ళు అయితే ఒకటి రెండు నెలలు జీతాలు వెనకా ముందు అయినా అట్టే బాధలేదు. నమ్మి చేస్తారనీ లేక బెదిరిస్తారనీ భయం లేదు. అందుకే వాళ్ళనందరినీ మునిసిపాలిటిలో చేర్చా." అనే వాడు. మునిసిపాలిటియొక్క మొత్తం పనుల కంట్రాక్టులన్నీ కూడా తన బంధువర్గానికే యిచ్చేవాడు. అందువలనే శ్రీరాంపూరు పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెందింది. అయితే రోడ్డు మాత్రం కరిమ్రింగిన వెలగవండు లాగా కంకర, ఇసుక, మట్టిలారా కొట్టుకునిపోయి గత సంవత్సరం కురిసిన వానసీరు అక్కడక్కడా నిలువవుండి చిన్న చిన్న చెరువులు లాగా కనిపిస్తూ అదొక వింత శోభను చేకూరుస్తున్నవి,

బాబు గోవర్ధన్‌దాసు అభిమాన్నీ, శ్రేయోభిలాషి అయిన ఒక పెద్ద మనిషి ఒకసారి ఆయనతో "ఎమండీ. మీరు వచ్చే చైర్మన్ ఎన్నికలలో పోటి చేయబోతున్నారా?" అని అడిగాడు.

"తప్పకుండా చేస్తానండి. నేను పదహారు అణాలూ ప్రజాసేవకుడను. ప్రజా సేవకే నా జీవితాన్ని అర్పించుటకు సిద్ధంగా నున్నా. ప్రజలు గనుక కోరినట్లయితే వచ్చే ఎన్నికలలో తిరిగి నిలబడతా. వారిని కాదనగలనా! ప్రజల శాంతి సౌభాగ్యాలకోసరం ఇంత కాలమూ పాటు పడ్డా. ఇక ముందు పడతా! అని విధేయతగా సమాధానం చెప్పారు చైర్మన్‌గారు.

"ఎంత మాట అన్నారు. మేమంతా మిమ్ములనే తిరిగి ఎన్నుకోవాలని అనుకుంటున్నాం. తమరు ఇంత కాలము నుంచీ మాకు చేసిన సేవను ఎలా మరచి పోగలం? కాని వచ్చిన చిక్కేమిటంటే మేము మీకు ఓటు వేయబానికి పోలింగు స్టేషనుకు ఎలా చేరుకోవటమా అన్నదే మా అనుమానం. ఎందుకంటారా యిల్లు విడిచి రోడ్డు మీదకు వచ్చే సరికి మీ ధర్మమా అంటూ రోడ్డు మీద ఏర్పడిన గుంటలలో పడి నడుస్తూ, కాళ్లు చేతులు విరగ కొట్టుకోవాల్సి వస్తుంది. కానీ ఆ భయం లేకుండా ఒక్క చిన్న సలహా చెబుతానినండి. నా మాట విని ఒక్క రెండు డజన అంబ్యులెన్సు కారులనూ ఒక్క వంద మంది ప్రథమ చికిత్సా నిపుణులనూ కనక ఆ రెండు రోజులూ నియమించారంటే ఆ బాధ గూడా తీరుతుంది. గుంటల్లో పడ్డ ప్రతి వాడినీ బయటికి తీసి వెంటనే ప్రథమ చికిత్స నేసి ఆ కారులోనే పోలింగు సెషన్‌కు తీసుకుని వెళ్లి వోటు వేయించ వచ్చు. వాళ్ళు మన అంబ్యులెన్సు కారులోనే వస్తారు కాబట్టి ఎలాగూ మనకే ఓటువేస్తారు" అన్నాడు ఆ అభిమాని.

చైర్మన్‌గారికి ఆ సలహా నచ్చింది.

ఉత్తమోత్తమ కృషి కృష్ణవేణి అని నేననడం దేనికి! ఇంకెన్ని మణులు న్నాయో. అందుచేత ఇది ఉత్తమ రచన అనడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరు.

లోపరహితంగా కాదు కాని మరి కొంత నిష్పురంగా మరొక కృతి నివ్వగలిగితే తెలుగు పడుచు గర్విస్తుంది.

"నర్దుబాటు భావమ్ములు వంగ మువకు శ్రేయమ్ములు"

రచన : కొండూరి కృష్ణమూర్తి

పోయిన సరుకును మునిసిపాలిటి పాకి పనివారి దుస్తుల కింద చైర్మన్ గారి ధర్మమా అని మునిసిపాలిటికి అమ్మేవారు. చైర్మన్ గారూ శేఠ్ గారూ ఆప్త మిత్రులు,

ఒకసారి బాబు గోవర్ధన్‌దాసు కిషోరీలాల్ ఇంటికి వెళ్ళాడు. ఏదో విచ్చాపాటి మాటాడు కుంటున్నారు. మధ్యలో కిషోరీలాల్ చైర్మన్ గారితో "ఏమండి, మన మునిసిపాలిటికి ఎవరో కొత్త పన్నుల ఇనస్పెక్టరు వచ్చారు. వాడు మా ప్రాణాలను తీసేస్తున్నాడు. మాగుడ్డల—బేళ్ళకు పన్ను పట్టలేదని బత్తు చేస్తున్నాడు" అన్నాడు.

చైర్మన్ గారికి యీ మాటలు వినే వరికి ఆగ్రహం వచ్చింది. "ఆ! ఎమన్నారూ? మీ బేళ్లకి వాడు పన్నులు కట్టమన్నాడా? ఎంత సాహసం? బాగుంది. మీరేన్యయంగా ఫిర్యాదు చేస్తున్నారు. కాబట్టి యిది అభద్రం కాదు. ఇటువంటి ఫిర్యాదులను స్వయంగా విని వాటిని పరిష్కరించి దోషులను శిక్షించటమే ప్రజా సేవకుడ నయినవాడి ప్రదమ పవిత్ర కర్తవ్యం. మీఫిర్యాదును విన్నా. ఈ రోజే అక్రొత్త ఇనస్పెక్టరును ఉద్యోగము నుంచి డిస్‌మిస్ చేస్తున్నా," అన్నారు.

ఆ మాటలకు శేఠ్ కిషోరీలాల్ సంతోషించాడు.

కొద్ది క్షణాల తరువాత తిరిగి గోవర్ధన్‌బాబు సంభాషణలు ప్రారంభించాడు. "ఆ చూడండి శేఠ్‌గారు. భగవంతుడు మీకు అన్నీయిచ్చాడు. అంగబలమూ వుంది. అర్థికబలమూ వుంది. అధికారుల ఆదరణావుంది. దైవభక్తివుంది. దానతృష్ణావుంది. కాని ఒక్కటిమాత్రం కొరతగా వుంది." అన్నారు.

"ఏమిటండి? ఏమిటాకొరత?" ఆత్రంగా అడిగాడు కిషోరీలాల్.

"ఆ ఏమిలేదు. నీవు చిరంజీవిగా చిరకాలం వర్ధిల్లాలి."

"చిరంజీవి అయి చిరకాలం వర్ధిల్లాలా? అదెలా సాధ్యం అవుతుంది. ప్రతి జీవి పుట్టినతరువాత గిట్టక మానడుగదా."

"అదిగాదండీ. నేననేది మీ పేరు. మీరు చనిపోయినా మీ పేరు యీ పట్టణంలో చిరకాలం ప్రజల నోటి వెంట ఉచ్చరించబడుతూవుండాలి."

"అదా విషయం. దానికేంలెండి నేను చనిపోయిన తరువాత నా కొడుకులూ, నా మనుమలూ నా పేరు నిలబెట్టుతారులెండి. వాళ్లల్లో ఎవరికో ఒకరికి నా పేరు పెట్టుకోక మానరు."

"అదీ సరేననుకోండి. అదీగాక సామాన్య ప్రజానీకం తమరి నామధేయాన్ని ఎల్లప్పుడూ తలుచుకుంటూ వుండాలనేది నా వాంఛ. కొన్ని శతాబ్దాల తరబడి తమరి పవిత్రనామం ప్రజల నోటివెంట అహర్నిశలూ ఉచ్చరించబడుతూ వుండాలి."

"అవునవును. అదీ నిజమే. కాని అది ఎలా సాధ్యమవుతుంది? ఒక పని చేస్తేనో? మా బట్టలదుకాణం మా తాతలపేరుతో వుంది. దానిని నాపేరుకు మారిస్తే బాగుంటుందేమో? కిషోరీలాల్ గణపతిలాల్ అండు కంపెనీ అని మార్చివేద్దాం."

"అబ్బే. అదిగాదండీ అలాచేస్తే లాభంలేదు. నేను చెబుతా వినండి మన మునిసిపాలిటి ఆఫీసు చౌకులో ఒక గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించి లనోతీర్మానించింది. ఒక పాలరాతి గాంధీ విగ్రహాన్ని తమరే చేయించి మునిసిపాలిటికి దానంగా యిస్తే బాగుంటుందని తోస్తోంది. మహా అయితే మూడు లేక నాలుగు వేల రూపాయలు ఖర్చుకావచ్చు. ఆ విగ్రహం క్రింద తమరి నామధేయం సువర్ణాక్షరాలతో లిఖించబడి వుంటుంది. ఆ విగ్రహం ఆఫీసు చౌకులో వున్నంత కాలమూ ప్రజలు తమరి పేరును తలుచుకుంటూ వుంటారు. తమరి దాతృత్వాన్ని తమరి దారవ్యభావాన్ని వారు వేనోళ్ల పొగడుతూ వుంటారు."

పేఠి కిషోరీలాలుకు యీ సలహా బాగా నచ్చింది.

గోవర్ధన్‌బాబు తిరిగి మొదలెట్టాడు "ఆ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు శ్రీయుత భాయి సాహేబు గారిని ఆహ్వానిద్దాం. భాయి సాహేబు గారంటే తమరికి తెలుసుగదా. ఆయనంతటి గొప్ప నాయకుడు మరి లేడు మనరాష్ట్రంలో మంత్రులను ఎక్కించటమూ దింపించటమూ ఆయనకు తోలుబొమ్మలాట వంటిది. ఆయన గనక నీ దాతృత్వాన్ని మెచ్చుకున్నాడా అంటే నీ అదృష్టంపండిందన్నమాటే, నిన్ను ఒక యం. యల్. ఏ. గా చేయగలడు. ఒక మంత్రిగా గూడా చేసినా చేయగలడు. అంతటి సామర్థ్యమూ, వలుకువడిగల తిరుగులేని నాయకుడు ఆయన."

కిషోరీలాల్ కొంచెం సేపు ఆలోచించాడు. "సరేలెండి. తమరు చెప్పినట్లే కానీయండి. విగ్రహానికి ఆర్డరు యివ్వండి" అన్నాడు.

కొన్ని రోజులకు విగ్రహం తయారయింది. ఆఫీసు చౌకు మధ్య ఒక పెద్ద సిమెంటు దిమ్మె కట్టబడింది దానిచుట్టూ కావూల చెట్లు రకరకాలవి నాటారు. పూల చెట్లవెనక ఇనవస్తంభాలుపాతి గొలుసులువేసికట్టారు. మధ్యలో ప్రజలు విగ్రహం వద్దకు వచ్చిపోయేందుకు ఒకగేటు పెటారు.

ఈలోగా చైర్మన్ గోవరన్‌బాబు శ్రీ భాయి సాహేబు గారితో ఉత్తర ప్రత్యుత్తరాలను సాగించారు. గాంధీ, శిలా విగ్రహ ఆవిష్కరణోత్సవ సందర్భంలో తనకు పూపిరి సలపటానికి గూడాతీరుకలేకుండా వున్నప్పటికితన స్వంత కార్యక్రమాలను కొన్నింటిని రద్దు చేసికొనిశ్రీ భాయిసాహెబుగారు గోవర్ధన్ దానుగారి ఆహ్వానాన్ని అంగీకరించి నవంబరు నాలుగవ తేదీ ఉదయం 8 గంటలకు ఆవిష్కరణోత్సవానికి తాను హాజరుకాగలనని గోవర్ధన్‌దానుకు తెలియ నారు.

గాంధీ విగ్రహం తయారయింది. దాని చుట్టూతా కుదు ఖదరు గుడ్డను చుట్టి ఆఫీసు చౌకులోని సిమెంటు దిమ్మమీద రెండు రోజులు ముందుగానే బిగించారు. ఇక ఆ దిమ్మక్రింద దాతల పేరు చెక్కడమే తరువాయి.

మరునటి రోజు ఉదయం గోవర్ధన్ బాబు ఒక చిత్రకారునితో అక్కడికి వచ్చాడు పేర్లు చెక్కించటానికి. సరిగ్గా అదే సమయానికి అక్కడికి వచ్చాడు శ్రీ కిషోరీలాల్ పనులు ఎంత వరకు జరిగినవా అని చూచి పోవటానికి. ఆ చిత్రకారుడు చేతిలో ఆ శిలా విగ్రహం క్రింద చెక్కవలసిన పేరుల కాకితం పట్టుకుని ఎలా

(మిగతా 3వ పేజీలో)

# శాంతి స్నేహాల విధానము

(5వ పేజీ తరువాయి)

దిగ్భ్రాంతంగా మాత్రమే తెలియజేయగలం. ముందుగా సోవియట్ ప్రభుత్వం యేర్పడిన కొత్తరోజుల్లో తీసుకొన్న చర్యలను గురించి తెలుసుకొందాము. అక్టోబరు సోషలిస్టు మహావిప్లవం జరిగిన తర్వాత మొట మొదటిరోజునే సోవియట్ ప్రభుత్వం శాంతిని గురించి ప్రకటనచేసింది. 1917 నవంబరు 8వ తేదీన సోవియట్ ప్రభుత్వం యుద్ధం జరుపుతున్న సమస్తదేశాలను సంబోధిస్తూ పోరాటాలను తక్షణమే ఆపివేయమని కోరింది. అది మొదలుకొని సోవియట్‌దేశం వివిధదేశాల మధ్య శాంతి, స్నేహాలను పటుతరంచేసే లెనినిస్టు విధాన్ని అనుసరిస్తున్నది.

సుస్థిరమైన శాంతి యేవిధంగా చేకూరుతుంది? దేశాలమధ్య అపనమ్మకం తొలిగి శాంతియుత సహజీవనం కొనసాగినప్పుడే శాంతి చేకూరుతుందని సోవియట్ ప్రభుత్వాధినేత కృష్చేవ్ ఒక సందర్భంలో అన్నారు.

## సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణ

పైన చెప్పిన ఆశయాలను సాధించేందుకు సోవియట్ దేశం అనేక సార్లు సమగ్రమైన వ్యక్తపాదలను చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 14 వ సమావేశంలో సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ కోసం వ్యక్తపాదించింది. అంతగాదు. ఆ సమస్య ఇంకా పరిష్కరింప బడకముందే సోవియట్ దేశం ఏక పక్షంగా తన పాయుధ బలాలను తగ్గించు కొన్నది. గత సంవత్సరారంభంలో మరి 1,200 000 మంది సైనికులను పాయుధ బలాల్లోంచి తగ్గించటానికి నిర్ణయం తీసుకొన్నది. సోవియట్‌దేశం, తదితర సోషలిస్టుదేశాలు ఉన్నాయి. మరొకవైపు కాంగ్రెసులను లొంగదీయాలని ప్రయత్నిస్తున్న సామ్రాజ్య వాద శక్తులు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితిలో సోవియట్‌దేశం యెల్లప్పుడూ కాంగ్రెసుల న్యాయమైన పోరాటాన్ని బలపరుస్తున్నది.

గమనించవలసిన మరొకవిషయం యేమిటంటే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 15 వ సమావేశంలో సోవియట్ దేశం వలసవాద శక్తుల దార్ల విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టటంద్వారా యీసమస్యకు లేవనెత్తింది.

## సోదర సహాయం

అక్టోబర్ విప్లవం ఇంకా విజయం పొందటానికి పూర్వమే సోషలిస్టు దేశాలు ఆర్థికంగా వెనుకబడిఉన్న దేశాలకు, వలస, అర్ధవలస దేశాలకు వాటి ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతి కాభివృద్ధికోసం సోదర సహాయం చేసే సమయం వస్తుందని లెనిన్ చెప్పారు. ఆసమయం యిప్పుడు వచ్చింది. సోవియట్‌దేశం యీ నాడు బడుగుదేశాలకు యిలాంటి సహాయం చేస్తున్నది.

అక్టోబరు విప్లవం ఒక పరికొత్త సంస్కృతికి పునాదివేసింది భారత ప్రధాని నెహ్రూ "భారత దర్శనం" అన్న తనగ్రంథంలో వ్రాశారు.

నెహ్రూచెప్పిన ఈ నవసంస్కృతి సోవియట్‌దేశంలో వచ్చిన మార్పుల్లోనే గాక, సోవియట్‌దేశం అమలరిస్తున్న విదేశాంగ విధానంలో శాంతి, అంతర్జాతీయ స్నేహాల విధానంలో, సమస్తదేశాల స్వాతంత్ర్యాన్ని సమానత్వాన్ని గుర్తించే విధానంలో వ్యక్తమవుతున్నది.

## స్వయం నిర్ణయాధికారం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు

అక్టోబరు విప్లవం జరిగిన ఒక వారం రోజుల తర్వాత సోవియట్ ప్రభుత్వ విధానాన్ని వివరించే ఒక ముఖ్యమైన పత్రం ప్రకటింపబడింది. అది రష్యాలోని వివిధ జాతుల హక్కులకు సంబంధించిన పత్రం. మొట్టమొదటి సోషలిస్టు రాజ్యం, తూర్పు దేశాలకు తక్కువ హోదానిస్తూ జారిస్టు ప్రభుత్వం చేసుకొన్న ఒడంబడికల నన్నింటినీ రద్దు చేసివేసింది. ఉదాహరణకు, సోవియట్ ప్రభుత్వం బ్రిటిష్ వలస పెత్తందార్లకు వ్యతిరేకంగా అఫన్ ప్రజలు జరిపిన పోరాటాన్ని బలపర్చింది. 1921 లోనే సోవియట్ దేశం పర్షియా, అఫనిస్తాన్ టర్కీలతో సమానహోదా ప్రాతిపదిక మీద స్నేహ ఒడంబడికలను చేసుకొన్నది అదేకాలు ఒక పెద్దదేశంతో సమానహోదాతో ఒడంబడిక చేసుకోవటం యిదే మొట్ట మొదటి పర్యాయం..

అది మొదలుకొని యీ వ్రాయి యెన్నో సంవత్సరాలు గడిచాయి కాని సోవియట్ దేశం యున్నదూ యున్నదూ ఈ విధానాన్ని వీడలేదు. అన్ని అంతర్జాతీయ మహాసభల్లోనూ ఐక్యరాజ్యసమితిలోనూ సోవియట్ దేశం ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం కృషిచేస్తూ వచ్చింది, ఇకముందుకూడా అలానే చేస్తుంది. 1956 తుజిప్తపైన బ్రిటిష్-ఫ్రెంచి-ఇజ్రాయెలీ దురాక్రమణ జరిగినప్పుడు సోవియట్ దేశం గట్టిగా నిలబడక పోయినట్లయితే ఆదేశాలు వెనక్కి తగ్గేవేశావని అందరికీ తెలుసు. మరి రెండు సంవత్సరాల తర్వాత బ్రిటన్, అమెరికాల

## పంచాంగం

ఆదివారం

**30 ఏప్రిల్, 1961**

శ్రీ ప్లవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి రాత్రి 12-10 వరకు, చిత్త ఉదయం 5-55 వరకూ ఉపరి స్వాతి తెల్లవారు జామున 5-45 వరకు. వర్జ్యం పగలు 11-29 మొదలు 1-4 వరకు

వ్యాపారస్తులకు :-మార్కెటు బందు

రైతులకు:- చెట్లు నాటుటకు, ధాన్యాలు నిలవచేయుటకు, కోతలకు మంచిది మిగత మామూలు పనులు చూచుకొనుట మంచిది.

మంచి చెడ్డలు:- పుణ్య దేవతా కార్యాలకు, మాటింగులకు, పోవుటకు పెద్దలతో సంప్రదింపులకు, సిరాస్తి వరిష్కారాలకు ప్రయాణాలకు పెట్టుబడులు పెంచుటకును మంచిది. గాయములు తగులుటకు, కలహములు వచ్చు అవకాశములున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 3 0-4.

ఆంధ్రభూమి

ఆదివారం, 30 ఏప్రిల్ 1961

## కాంగో సైనికుల రాజకీయ చర్యలు

రాజకీయ నాయకులు అంతః కలహాల్లో నిమగ్నులై స్వీయ ప్రయోజనాన్ని తప్ప, దేశ శ్రేయస్సును గమనింపలేక పోయినప్పుడు సైన్యాధిపతులు, సైనికోద్యోగులు ప్రమేయం కల్గించుకోవడం ఈ శతాబ్దం ఉత్తరార్ధంలో మామూలు అయింది. ముస్లిం దేశాల్లో ఇది అధికంగా వున్నా, ఇతరత్రా కూడా ఈ సంఘటనలు జరుగుతూనే వున్నవి

కాంగో లో కసవూబు, పోంబే ప్రభృతులు కాక్యలట్‌విల్లేలో దేశ భవిష్యత్తు మీద చివరి సంప్రతింపులు సాగిస్తూ, వుండగా వీరి సంఘం కాంగో సైనికులు గృహ నిర్బంధంలో వుంచి సమాధానానికి వచ్చేవరకూ విడుదల చేయడం జరగదని ప్రకటించారు. కాంగో సైనికులు అంతర్యుద్ధం వల్ల ఏర్పడిన అస్థిమిత పరిస్థితులతో అసంతృప్తి చెందారు. వారికి సక్రమంగా వేతనాలు ముట్టడం లేదు. దేశంలో అరాచకం ఏర్పడి నందున అహర్నిశం ఆయుధాలు ధరించి విశ్రాంతి లేకుండా వుండవలసి వస్తున్నది. రాజకీయ నాయకుల మధ్య స్పర్ధలు పెరగడం వల్ల జాతీయ సైన్యంకూడా చీలిపోయి, రాజకీయ నాయకుల చేతుల్లో పరికరాలుగా తయారైనవి. సైన్యంలో ఐకమత్యం నశించింది. ఒక విభాగంపై మరొక విభాగం యుద్ధం చేసే విపరీత పరిస్థితులు ఏర్పడినవి. సైన్యంలో అసంతృప్తి ప్రబలిన కారణంగానే సైనికులు రాజకీయ నాయకులకు శ్రీముఖం ఇవ్వడం జరిగింది. కాంగో జాతీయ నాయకులు ఇప్పటికీ వారి కర్తవ్యాన్ని గుర్తించినట్లు కన్పించదు.

ప్రథమ ప్రపంచ సంగ్రామంలో, సోవియట్ రష్యా అవతరణకు దోహదం చేసింది జార్ సైనికులన్న విషయాన్ని కాంగో జాతీయ నాయకులు గుర్తుకు తెచ్చుకోవడం మంచిది. పరిస్థితులు దుర్భరం కాగా రష్యా సైనికులు, జర్మనీ సైనికులతో రణరంగంలోనే రాజీపడి, రాజకీయ నాయకులతో నిమిత్తం లేకుండా యుద్ధాన్ని విరమించారు. ఆ పరిస్థితులు బోల్షివిక్కు నాయకులు అధికారంలోకి రావడానికి తోడ్పడినవి. కాంగోలోనూ ప్రస్తుతం పరిస్థితులు అదే విధంగా వుంటున్నవి. సైన్యం మీద రాజకీయ నాయకులకు అధికారం లేదు. రాజకీయ నాయకులు కోరినట్లల్లా ఇక మీదట కాంగో సైన్యం వ్యవహరింపక పోవచ్చును. కాక్యలట్‌విల్లే సమావేశంలో పాల్గొనక స్వరాష్ట్రానికి వెళ్ళదలచిన పోంబేను అటకాయించి, నిర్బంధించి వేస్తూ, ఇతర నాయకులను కూడా అంగీకారానికి వచ్చే వరకూ నగరం వదలివెళ్లడానికి వీలు లేకుండా చేయడంలో నే కాంగో సైన్యం రాజకీయ నాయకుల అదుపు ఆజ్ఞల్లో వుండదనే విషయం స్పష్టమైంది.

కాంగో జాతీయ నాయకులు చరిత్ర నుంచీ గాదు, స్వానుభవం నుంచి కూడా పాఠం నేర్చుకొనడానికి నిరాకరిస్తున్నారు. రాజకీయ పరిష్కారానికి ఇప్పుడు తీవ్ర ప్రతిబంధకం పోంబే వైఖరే. కసవూబూ వలెనే వీరు కూడా పరిస్థితుల ఒత్తిడి వల్ల రాజీ విధానాన్ని అనుసరించ గలరని ఆశింప వచ్చును.

శాంతి భద్రతల సంరక్షణ బాధ్యతలతోపాటు పరిపాలనా బాధ్యతలను కూడా కాంగో సైనిక దళం స్వీకరిస్తే పరిస్థితులు పూర్తిగా విషమించవచ్చును. లుముంబా హత్యకు కారకులైన వారు కాలగతిని తెలుసుకుని ప్రవర్తించడం వారికి, వారి దేశానికి మంచిది.

## యోగాసన పరిశోధనల ఫలితాలు

### లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

యోగాసనాలవలితంగా శరీరంలో కలిగే భౌతిక మార్పులను నిర్ణయించేందుకు ఇంతవరకు జరిగిన పరిశీలనల వివరాలను కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. కర్మార్కర్ నేడు లోక్‌సభలో శ్రీ రామ్‌కృపన్ గుప్తా అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ ఈ విధంగా తెలియజేశారు:

1. గురడె పనిచేయకుండా చేయగలమన్న కొంతమంది యోగులు చెప్పే మాటలను ఎక్స్-రే, ఎలక్ట్రోకార్డియోగ్రాఫ్‌వంటిఆధునికయాంత్రిక సాధనాలవల్ల పరీక్షించారు. గురుడె పనిచేయకుండా చేయడానికి యోగులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ గురుడె పనిచేస్తూనేవుందని పరీక్షవల్ల తేలింది.

2 సమాధిలోకి వెళ్ళిన ఇద్దరు వ్యక్తులనుగురించి, మంచుగడ్డ అంతచల్లగావున్న నీటిలో దాదాపు ఒక గంటసేపు చేతులోంచి ఏమీ ధారకనవరచకుండా వున్న మరొయిద్దరిని గురించి, జరిగిన పరిశీలనలనుబట్టి యోగాసనాలకు అలవాటుపడ్డ వ్యక్తులలో మామూలు వ్యక్తులలో ఇందుకు సంబంధించి కనబడేఉద్రేకాలు ఎక్కడో అణగారిపోయాయని తెలుస్తోంది. అయితే వాటి ప్రాముఖ్యాన్ని నిక్కచ్చిగా తెలుసుకునేందుకు ఇంకా పరిశీలన జరగవలసి వుంది.

3 భూగర్భంలో గోతులలో చాలా రోజులుపాటు వుండగలనని చెప్పే యోగిని, గాలిచొరని పెట్టెలోవుంచి చూశారు. చాలా తక్కువ మోతాదు ఆక్సిజనిలో ఆయోగి వుండగలడని ఆ పరిశీలనవల్ల తేలింది. ఈ ఫలితాలను ధృవపరిచేందుకు యింకా పరిశీలనలు జరగవలసి వుందనడం నిర్వివాదం.

ఈ పరిశోధనలు సాగించడానికి వీలుగా యోగులు ముందుకు రానందున యీ పరిశీలనలు పరిమితి స్థాయిలోనేజరుగుతున్నాయని చెప్పక తప్పదు.

## జపుళి మిల్లుల ఉత్పత్తి

బాంబాయి, ఏప్రిల్ 29

1961 మార్చిలో జపుళి మిల్లులలో 150 మిలియను పౌన్ల ప్రత్తినూలు 421 మిలియను గజాల నూలు వస్త్రాలు ఉత్పత్తిలయినట్లు తాత్కాలిక అంచనా, 1961 మార్చిమాసాంతంలో నూలువస్త్రపతి శ్రమకు వంచన కాంపోజిట్ మిల్లులలో 1.32 లక్షల బేళ్ళు అమ్మకం కాకుండాను 1.27 లక్షల బేళ్ళు అమ్మకం, బట్వాడా కాకుండా నిల్వ వున్నట్లు అంచనా వేశారు.

## ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు స్వర్గీతా రామానుజం

### 41 వ వర్ధంతికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారతదేశ ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజం 41 వ వర్ధంతి సందర్భంలో భారత ప్రభుత్వ ప్రాచీన పత్రాలయశాఖ వారు శ్రీ రామానుజం జీవితానికి సంబంధించిన కొన్ని పత్రాలను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేశారు శ్రీ రామానుజం వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫైలులోని పత్రాలు ప్రదర్శించబడతాయి అ ఫైలు కొంతకాలం క్రిందట మద్రాసు పోర్టుట్రస్టు నుంచి ప్రాచీన పత్రాల కార్యాలయానికి పంపారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ రామానుజం మద్రాసు పోర్టు ట్రస్టులోని ఒక కార్యాలయంలో 1912 లో గుమాస్తాగా చేరారు. ఆ గుమాస్తా ఉద్యోగం కోసం 1912 ఫిబ్రవరి 6 వ తేదీన అయన పెట్టుకున్న దరఖాస్తు, ప్రొఫెసర్ హిల్ ప్రొఫెసర్ హార్డీ, శ్రీ రామానుజం కృషిని గురించి వ్రాసిన లేఖను ఆ పత్రాలలో వున్నాయి. ఈ పదర్శనం మే 5 వ తేదివరకూ ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ తెరిచివుంచబడుతుంది

### జీవిత విశేషాలు

శ్రీ రామానుజం జననం 1888 లో అయన యొక్క అఖండ మేధాసంపత్తినీ, ప్రతిభనూ పరిగణించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసానికి మద్రాసు విశ్వవిద్యాలయం 1914 లో అయనకు స్కాలరుషిప్పు యిచ్చారు. అయన కేంబ్రిడ్జిలో 5 ఏళ్ళు ఉన్నారు. గణిత శాస్త్ర రంగంలో అయన యొక్క ప్రశంసనీయకృషికి పరిగణనగా 1918 ఫిబ్రవరిలో అయన్ను రాయల్ సొసైటి సభ్యుడుగా తీసుకున్నారు అదే సంవత్సరంలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం అయన్ను ట్రినిటి కాలేజి ఫెల్లాగా చేశారు. అయన అక్కడ ప్రొఫెసరు జి. హెచ్. హార్డీ క్రింద పనిచేశారు కొన్ని విషయాలను బట్టి చూస్తే శ్రీ రామానుజం ప్రపంచ గణిత శాస్త్రజ్ఞులలో అగ్రేసరుడని ప్రొఫెసరు హార్డీ అన్నారు.

## జాతీయ సైనికవిద్యార్థి దళాల అభివృద్ధి

### కేంద్ర సలహాసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

దినదినాభి వృద్ధి చెందుతున్న జాతీయ సైనిక విద్యార్థి దళాలు వ్యవస్థకు అవసరం కాగల అధికారులను తర్ఫీదు జేసేందుకు రెండవ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించవచ్చునని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ యివాళ ఇక్కడ జాతీయ సైనిక విద్యార్థి దళ కేంద్ర సలహా సంఘం 17 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నూచించారు.

ఈ దళం డైరెక్టరు సమర్పించిన నివేదికను చర్చించి. యీ సంఘం జాతీయ సైనిక విద్యార్థిదళం, రైఫిల్ దళం సహాయ సైనిక విద్యార్థిదళం సాధించిన ప్రగతిపట్ల సంతృప్తి వ్యక్తీకరించింది. జాతీయ సైనిక విద్యార్థిదళంలో సభ్యుల సంఖ్య యీ ఏడాది ఏప్రిల్ 1 వ తేదీన 2,70,486 ఇది నిరుడికంటే 352158 ఎక్కువ. ఎన్. సి. సి. రైఫిల్ దళంలో సభ్యుల సంఖ్య 2 37 లక్షలు. ఆ సంఖ్య, లక్ష్యాన్ని (2.5 లక్షలు.) మించినందుకు ఈ వ్యవస్థను శ్రీ కృష్ణమీనన్ ప్రశంసించారు.

సహాయ సైనిక విద్యార్థిదళంలో సభ్యులసంఖ్య గత ఆర్థిక సంవత్సరంలో 9,01,430 నుంచి 10 27759 కు పెరిగింది. ఇందులో కొంత పునర్వ్యవస్థీకరణ కూడా జరిగింది.

కాంప్లీలోని ఎన్, సి. సి. ఆఫీసర్ల శిక్షణ సంస్థలో గత డిసెంబరు నాటికి 890మంది యన్. సి. సి. ఆఫీసర్ల ప్రీ కమిషను శిక్షణను పూర్తి చేస్తున్నారు. మరో 316 మంది ఆఫీసర్లు యీ సంవత్సరం తర్ఫీదు అవుతున్నారు. 1961 జూన్ నుంచి నవంబరువరకూ మరో రెండు శిక్షణ తరగతులు నిర్వహించ బడతాయి. వాటిలో మరో 450మంది ఆఫీసర్లకు తాళీదు ఇస్తారు.

డార్జిలింగ్ లోని హిమాలయా పర్వతారోహణ శిక్షణ సంస్థలో బాలికలకోసం ప్రత్యేకంగా ఒక ప్రాథమిక పర్వతారోహణ శిక్షణ తరగతి ప్రారంభించబడింది. నలుగురు ఎన్ సి. సి. లేడి ఆఫీసర్లూ, అయిదుమంది సైనిక విద్యార్థినులు తర్ఫీదు పొందుతున్నారు. బాలికలు పర్వతారోహణలో తర్ఫీదుపొందడంలో ఇదే ప్రథమం. ఇంతవరకూ మొత్తం 65 మంది ఎన్. సి. సి. ఆఫీసర్లు యీ పారిశ్రామిక శిక్షణ పొందారు.

వారణాసి, ఏప్రిల్ 28

సాహు రసాయనిక ద్రవ్యాల, రసాయినిక ఎరువుల సంస సాహు పురిలో నిర్మించిన సోడా ఆష్ కర్మాగారానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి. గుప్త నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం జరిపారు.

# కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో నూతనాధ్యాయం

## అంతః కలహాలు కారణంగా పార్టీ నిజస్వరూపం ప్రజకు తెలసింది.

విజయవాడలో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలు పార్టీ చరిత్రలోనే చరిత్రాత్మక పరిణామానికి 60 వీరార్పణ చేశాయి. మహాసభలో చర్చకువచ్చిన అంశాలలో తీవ్రత హెచ్చుస్థాయిలోనే ఉన్నా ప్రధానాంశాలలో అన్ని వర్గాల మధ్య ఏమీ భావం కుదరడం గమనార్హం. ఏవో విప్లవాలకోసం ప్రజలలో అందోళనలు రేకెత్తించడం కంటె పార్లమెంటరీ పద్ధతులను అనుసరించడమే ఉచితమని తీర్మానించారు. పార్టీకి సంబంధించిన ఎన్నో రహస్యాంశాలు పైకి రావడం ఈ సభలలోనే ప్రారంభమైంది.

కమ్యూనిస్టులు తమదృష్టిని పార్లమెంటరీ విధానాలవైపు మరల్చుకోగలిగారు. జాతీయ దృక్పథాన్ని అవలంబించడానికికూడా సన్నద్ధులవుతున్నారు అని లండన్ టైమ్సు వ్యాఖ్యానించింది ఈ అంశాన్ని భారతీయ పత్రికా ప్రపంచం విస్మరించడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. ఈ మహాసభలలో కనిపించిన భేదాభిప్రాయాలు తరచిచూడవలసినవే.

ఇందులో కమ్యూనిజం అనే దాని మీదనే అనేకులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ఎవరికివారే తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ ప్రసంగించారు.

## బ్రిటన్ ధోరణి

కమ్యూనిస్టులవల్ల ఏనాడూ బ్రిటిష్ జనవాక్యంలో ఏవిధమైన మార్పూ రాలేదు. కమ్యూనిస్టులను గురించి లండన్ టైమ్సు ఎన్నడూ శ్రద్ధవహించలేదు. ఈనాడు టైమ్సు పత్రిక భారత కమ్యూనిస్టుపార్టీ విషయమై అవలంభించిన వైఖరిలో కూడా కొత్తదనమే లేదు. అయితే బ్రిటిష్ కన్సర్వేటివ్ విధానానికి భారత సంప్రదాయబద్ధ విధానానికి తేడా ఉన్నమాట వాస్తవం.

పరిణతులు ఏ పరిణామం పొందుతాయో తెలియనిదశలో ఉన్నప్పుడు వాటిని గురించి వీరు ఒక నిశ్చయానికి రాలేదు. అటువంటప్పుడు విచ్ఛిన్న శక్తులేనామాత్రవ్యవస్థమీద తమ ప్రభావాన్ని ప్రసరింపచ గలుగుతాయి.

శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనని దేశాలలో బ్రిటిష్ పరిశీలనా జ్ఞానం ఏ విషయంమీదా ఉండదు. అందువల్లనే పత్రికలవారు సంప్రదాయ విరుద్ధ విషయాల మీద తమ అభిప్రాయాలను అభివ్యక్తీకరించడానికి సాహసించరు విద్రోహకర విధానాలతో ప్రజాస్వామ్యాన్ని పడద్రోయటానికి కమ్యూనిస్టులు నిరంతరం కృషిచేస్తూనే ఉంటారు.

జాతీయతనేగాక పార్లమెంటరీవిధానాన్ని కూడా అతిక్రమించడానికి కమ్యూనిస్టుపార్టీ నిలబడుతున్నదని అనడానికీమీ సందేహంలేదు.

## తటస్థవిధానం

భారతప్రభుత్వం అవలంభించిన తటస్థ విధానం దేశదేశాలకు ఆదర్శంగా ఉన్నా కమ్యూనిజం ఛాయ తగిలినచోట మాత్రం ఇది కొంత దెబ్బతింటూనే ఉన్నది. ఈ అమూతాలకు కమ్యూనిస్టులే మూలకారకులు.

విర్మాణాత్మక విధానాల మీద దీనికి గల అవిశ్వాసం వల్లనే ఈ పార్టీ ప్రజాబిప్రాయాన్ని కూడా త్రోసి రాజని ఆ సానుభూతిని కోల్పోతుంది.

ఈ కారణాలచేత 'టైమ్స్' పత్రికతో ఏకీభవించడానికి ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. ఇది వివరణ మాత్రమే కాని సమర్థన మాత్రం కాదు.

పాక్షిక దృష్టితో ఒక అభిప్రాయానికి రావడం ఎంతటిదో, పాత పుంతలలోనే ఆలోచన సాగించడమూ, నిర్బంధంగా ఒప్పించడమూ అంతటివే. ప్రచ్ఛన్న యుద్ధం జరిగే దేశాలలోనే కాక దానికి బయటఉన్న ప్రాంతాలకుకూడా ఇవి హానికరాలే.

## విజయవాడలో

విజయవాడలో జరిగిన మహాసభలలో కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన ముఖ్యమైన మార్పుగా ఒకటి చెప్పక తప్పదు

సర్వవిషయాలనూ బహిరంగ సభాప్రదేశంలో చర్చించడమే ఆ మార్పు ముఖ్యమైన చర్చలు రహస్యంగానే జరిగాయి. అక్కడ విలేఖరులకు ప్రవేశమూ లేదు. అయినా అన్ని అంశాలను గురించీ బహిరంగంగా చర్చించడం పార్టీ చరిత్రలోనే ఇది మొదటిమారు.

అంతః కలహాలు కారణంగా ఏర్పడిన వర్గాలవారు పత్రికాముఖంగా వెలువరించిన అభిప్రాయాలు వారి వారి అంతర్గత భావాలను ప్రజలకు తెలియబరచినవి.

పార్టీ జాతీయ సమితి పరస్పర సంబంధంలేని రాజకీయ తీర్మానాలను పార్టీలో ప్రవేశ పెట్టడంకూడా అనుకోని సంఘటనయే. ఉభయ వర్గాల తీర్మానాలూ "న్యూ ఏజ్" పత్రికా సంచికలో వెలువడ్డాయి

ఉభయ వర్గాలమధ్య వాదోపవాదాలు తీవ్రంగానే జరిగినా చివరకు ఓప్పందానికి రావడం గమనించ దగ్గది. పార్టీ అవలంబించ

### శ్రీ విక్టర్ అభయవర్ధన

వలసిన విధానం ఈ సమావేశంలో నిర్ణయం కాలేదు. మితవాద పక్షంగా వ్యవహరింప బడేవారు. ప్రవేశ పెట్టిన రాజకీయ తీర్మానం తీవ్రవాదులను ఆకట్టుకోవడంకోసం కొద్ది సవరణలతో ఆమోదింప బడింది. అమృతసర్‌లో జరిగిన తీర్మానాలను మించినవేవీ పార్టీ నిర్వహణ విషయంలోచర్చకు రాలేదు. పార్టీలో ఏర్పడిన కల్లోలాను చక్కబడ్డానికి రణాదివే నాయకత్వంలో చెప్పకోదగ్గ కృషి ఏమీధారుగవేదు.

గడచిన రెండుమూడు సంవత్సరాలలో పార్టీలోని అంతఃకలహాలు కారణంగా బాలావిషయాలు వెనకబడి పోతున్నాయి. ఇతర రాజకీయాల పక్షాలలో పలనే దీనిలో కూడా వ్యక్తులమధ్య పోరాటాలు రేగాయి.

భారత ప్రధాని విధానాలపట్ల తమ వైఖరి ఎలా ఉండాలనేది ఇక్కడ ముఖ్యాంశంగా కనిపించింది. కాంగ్రెస్‌లోను బైటాకూడా వామపక్షములతో సన్నిహిత సంబంధం నెహ్రూకు కలిగేటట్లు వాతావరణాన్ని సమకూర్చాలన్నారు. మితవాదులు అలా కాకుండానెహ్రూకు తమ పక్షంవైపు తిప్పకోవడానికి తీవ్రమైన ఒత్తిడి తేవాలన్నారు తీవ్రవాదులు.

ఏది ఎలా జరిగినా ఒకటిమాత్రం సత్యం సర్వ సిద్ధాంతాలను మాటు పరచడానికి వారి వ్యక్తిత్వాలు నిలబడ్డాయి, విజయవాడలో అనిపించకపోదు. అన్నివర్గాలవారికిసంఖ్యాబలానుసారం జాతీయ మండలిలో ప్రాతినిధ్యం లభించింది. అధిక సంఖ్యాబలం కలవారే కార్యక్రమ భారం వహించడం ముదావహం.

అయినా భారత కమ్యూనిస్టుపార్టీ అంతః కలహాలు ఏ కార్యాచరణకో పనికిరాని అంతరాయాలుగానే నిలిచిపోయాయి. విజయవాడ మహాసభలు ఈ అభాసాన్ని మరింత పెంచాయి. అంతే! (ఇన్సా)

## విమాన ప్రమాదం

జొహానిస్‌బర్గ్, ఏప్రిల్ 28

స్కాండినేవియా కు చెందిన ప్రయాణీకుల డకోటా విమానం ఖార్టూమ్ విమానాశ్రయం వద్ద అగ్ని ప్రమాదానికి గురిఅయింది. ఇథియోపియాకు చెందిన మరో విమానం గుద్దుకొనడంతో స్కాండినేవియన్ విమానానికి నిప్పంటు కొంది.

ఒక ప్రయాణీకురాలికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

## స్వీడెన్‌లో టాగూరు శతజయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

స్వీడెన్‌లో డాక్టరు రవీంద్రనాథ్ టాగూర్ శతజయంత్యుత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున సన్నాహాలు జరిగాయి. ఈ ఉత్సవాలను ఏర్పాటుచేయడానికి, ఉన్నతాధికారులు కల్గిన, 16 మంది సభ్యులతోకూడిన కేంద్ర సంఘాన్ని నెలకొల్పారు. ఈ సంఘంలోని సభ్యులలో స్వీడిష్ సాహిత్య అకాడమీ శాశ్వత కార్యదర్శి డాక్టర్ అండర్ డిస్టర్లింగ్ నోబెల్ సంస్థ డైరెక్టరు శ్రీ నీల్స్‌కెస్టాహ్లే భారత దేశంలోని మాజీ స్వీడిష్ రాయబారి శ్రీమతి ల్యూమిర్డ్వార్ ప్రభృతులు ఉన్నారు.

ఈ ఉత్సవ కార్యక్రమాలను టాగూరు సర్వతోముఖమైన ప్రతిభను గ్రహించేందుకు అనువుగా ఏర్పాటు చేశారు. మే 4 వ తేదీన స్వీడిష్ రేడియో ద్వారా చిత్ర నాటకం సమర్పణతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి మే 5 వ తేదీన డాక్టరు ఓస్టరింగ్ టాగూరు జీవితం, రచనలను గురించి, రేడియో ప్రసంగం చేస్తారు.

అసలు ఉత్సవాలు 1961 వ సంవత్సరపు అకురాలు కాలంలో జరుగుతాయి. ఈ సందర్భంలో ఒక బహిరంగ సమావేశం ఏర్పాటుచేసి టాగూరుపై ఉపన్యాసం ఇప్పిస్తారు. భారతీయ సంగీతం గేయాలు వినిపిస్తారు. టాగూరు వ్రాసిన చిత్రాలు. ఆయనఫోటోలు,వ్రాతప్రతులు,ప్రచురణలు మొదలైన వాటిలో ఒక ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

టాగూరును గురించిన ఒక ప్రత్యేక డాక్యుమెంటరీ చిత్రం చూపుతారు. టెలివిజన్‌ద్వారా పోస్టాఫీసు నాటకాన్ని ప్రదర్శిస్తారు.

## బ్రిటన్‌లో ఏర్పాట్లు

మహర్షి టాగూర్ శతజయంత్యుత్సవ సందర్భాన బ్రిటన్‌లో ఉత్సవ నిర్వహణ సంఘం ఏర్పాటు చేయదలచిన కార్యక్రమాల వివరాలను లండన్ సచిత్ర వారపత్రిక స్పియర్‌రాజు సంచికలో వెల్లడించింది మహర్షి టాగూర్‌ను భారత దేశమే కాక ప్రపంచం అంతా గౌరవిస్తుందనీ ఉత్సవ నిర్వాహక సంఘానికి ప్రధాన మంత్రి మాక్మిలన్ పోషకులనీ, మే 8-వ తేదీన అల్బర్ట్ హాలులో జరిగే సమావేశంలో లార్డ్ హాల్స్‌మ్ ప్రధాన వక్తగా ఉపన్యాసం చేస్తారనీ, ఆ పత్రిక వివరించింది. మే 8వ తేదీన బ్రిటిష్ ఫిల్ము ఇన్‌స్టిట్యూట్ వద్ద టాగూరు సప్తాహ ప్రారంభోత్సవం రాకుమారుడు ఫిలిప్ అధ్వర్యంలో జరుగుతుందనీ, బ్రిటన్‌లోని ఇతర ప్రధాన నగరాలన్నిటాకూడాతా సందర్భంలో ఉత్సవాలు జరుగుతాయనీ స్పియర్ తెలియజేసింది.

విశ్వకవి టాగూరు మానవాళికి అంతకు చెందినవాడనీ యీనాడు విభిన్నవర్గాలుగా చీలిపోయిన దేశాలన్నీ ఏకమై ఆయనను సంస్మరించుకోవడం ఆయన ప్రతిభకు తార్కాణమనీ ఆ పత్రిక వ్రాసింది.

## ఉద్యోగాలు వదులుకుని భారతదేశం వచ్చిన పోర్చుగీసు సేనానులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఇద్దరుపోర్చుగల్ సైనికోద్యోగులు గోవాలోని వారి ఉద్యోగాలను వదులుకొని మార్చి 25వ తేదీన భారత దేశంలో తలదాచుకున్నారని విదేశాంగ శాఖ వివరణకర్త ఒకరు విలేకరులకు ఇవాళ చెప్పారు. సాన్ మేరియా సంఘటనలో పోర్చుగీసు ప్రభుత్వ వైఖరిని విమర్శించినందుకు వీర్ని పోర్చుగల్ అధికారులు నిర్బంధించారు. వీరు నిర్బంధం నుంచి తప్పించుకుని భారతదేశం వచ్చి ఆశ్రయం అడిగారు. వీరు ప్రస్తుతం బెల్గాంలో వున్నారు. వీరికి ఆశ్రయం ఇచ్చే విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు ఈవివరణకర్త వెల్లడించారు.

## సర్దార్ ఫణిక్కర్

శ్రీనగర్, ఏప్రిల్ 28

సర్దార్ కె. ఎం. ఫణిక్కర్‌కాశ్మీర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా నియమించబడినారు. ఆయన మే ఒకటవ తేదీన పదవీ స్వీకారంచేసి నాలుగేళ్ళపాటు పదవిలో ఉంటారు.

# నిరసనవ్రతం

(7వ పేజీ తరువాయి)

చెక్కితే బాగుంటుందాని పరిశీలిస్తున్నారు.

"ఏదీ పేరులు ఎలా రాస్తున్నారో కాస్త చూడనీయండి" అని కిషోరీలాల్ చితకాయని చేతిలోని కాకితాన్ని తీసుకున్నాడు.

ఆ కాకితం మీద రాసిన అక్షరాలను చూచే పరికి సేఠ్‌జీ మొఖం పరిబడింది ఒళ్ళంతా చీమలు జెర్రెలూ ప్రాకినట్లయింది. ఆ కాకితంలో "బాబు గోవర్ధన్‌దాసుగారి ఛేర్మన్ కాలములో యీ విగ్రహం ప్రతిష్ఠాపించ బడినది." అని రాసి వుంది.

"ఏమిటి? ఇలా రాయిస్తున్నారు. దాని అర్థ మేమిటి? ఈ విగ్రహాన్ని మీ రిచ్చారా లేక నే నిచ్చానా మునిసిపాలిటికి?" మాటుగా కోపంగా అడిగాడు శేఠ్‌జీ ఛేర్మన్‌గారిని.

గోవర్ధన్‌దాసు కొంచెం కంగారుపడ్డాడు ధైర్యం తెచ్చుకుని "వుండండి శాంతించండి. తొందర పడబోకండి. నేను చెప్పేది కొంచెం వినండి మీ పేరు గూడా దానిమీద చెక్కబడుతుంది. భయపడకండి ఇదిగో యీ కాకితం చూడండి. దాని మీద ఏమి రాసివుందో కొంచెం చదవండి. దానిమీద "ఈ శిలావిగ్రహం గోవర్ధన్‌లాల్‌గారి చేత మునిసిపాలిటికి బహూకరించబడింది "అని రాసి వుంది" అన్నారు.

"హు. అయితే మరి నా పేరు ఎక్కడ చెక్కిస్తారు?" అన్నాడు శేఠ్‌జీ.

"వెనక ప్రక్కన చెక్కిస్తాలెండి"

"ఆ వెనక ప్రక్కనా? దమ్మిడి గూడా ఖర్చు పెట్టకుండా నీ పేరేమో ముందు ప్రక్కన ప్రముఖంగా చెక్కించుకుంటున్నా. నాలుగు వేలు యిచ్చినందుకు నా పేరు వెనక ప్రక్కన చెక్కిస్తావు? ఈ విగ్రహాన్ని చూడటానికి వచ్చే ప్రజలంతా ముందుగా నీ పేరు చూస్తారు. ఎందుకంటే అది ముందు ప్రక్కన వుంది కాబట్టి నా పేరు అసలు ఎవరూ చూడనే చూడరు. అది వెనక ప్రక్కన వున్నది కాబట్టి. నేను యిన్ని వేలు ఖర్చు పెట్టింది దీని కోసరమేనా? నన్ను మోసం చెయ్యాలని చూస్తున్నావా? అసంభవం" అన్నాడు ఆగ్రహంగా శేఠ్ కిషోరీలాల్.

గోవర్ధన్‌బాబు ఏమీ మాట్లాడలేదు. అలాగేచూస్తూ కొంచెంసేపు నిలబడ్డాడు. కొద్ది క్షణాల తరువాత "నా పేరు చెక్కించుకోవడానికి నాకు హక్కు లేదనుకుంటున్నావా? నేను యీ గుడ్డుబానికి ఛేర్మన్ని. అంటే ప్రథమ పౌరుడను."

"కావచ్చు. మీరు ఎవరయినా కావచ్చు. ఎంత గొప్పవారి వయినా కావచ్చు. కాని యీ విగ్రహాన్ని చేయించింది నేనని మరచిపోకండి. దీనికయిన ఖర్చంతా నేను భరించాను. అందువలన నా పేరు ముందు ప్రక్కన చెక్కబడాల్సిందే. అదే న్యాయం. మీ పేరు కావాలంటే వెనక ప్రక్కన చెక్కించుకోవచ్చు అందుకు మీకు యిష్టం లేకపోతే చెప్పండి. నా విగ్రహాన్ని నేను తీసుకునిపోతా." అన్నాడు బెదరిస్తూ శేఠ్ కిషోరిలాల్.

గోవర్ధన్‌బాబు దీర్ఘంగా ఆలోచించాడు ఇవ్వాళ విగ్రహాన్ని గనక కిషోర్‌లాల్ తీసుకుని పోయాడంటే ప్రజలలో పెద్ద గోల పుడుతుంది ప్రజలలో తన పలుకుబడి పలచబడి పోతుంది. కొత్త ఛేర్మన్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ సమయంలో గొడవపెట్టుకోవటము అంత మంచిది గాదని తలపాడు. "సరే లెండి శేఠ్‌జీ తమరి పేరే ముందు ప్రక్కన చెక్కనీయండి. నా పేరు వెనకాలే చెక్కిస్తాలెండి. ఇందులో ముంచుకు పోయింది ఏముంది" అన్నాడు.

ఇంతట్లోకి ఛేర్మన్‌గారి బంట్రోతు ఒక వుత్తరాన్ని తెచ్చి యిచ్చాడు. ఆయనకు అది శ్రీ భాయి సాహేబుగారి వద్దనుంచి వచ్చింది. గోవర్ధన్‌బాబు ఆ వుత్తరాన్ని విప్పి సాంతం చదివాడు. మరొకసారి చదివాడు. కొత్త చిక్కు వచ్చిపడింది ఆయనకు. కిషోరీలాల్ వైపుతిరిగి "ఇదుచూడండి శేఠ్‌జీ ఇంకొక కొత్త చిక్కు వచ్చిపడిందియిప్పుడు శ్రీ భాయిసాహేబుగారు వుత్తరం రాశారు, విగ్రహ ప్రతిష్ఠాపకుని పేరు ప్రముఖంగా ప్రజలకు బాగా కనిపించే చోటులో చెక్కించవలసినదిగా ఆయన తాళీదుపంపించారు మామూలుగా విగ్రహ ప్రతిష్